# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 12.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 256 ‖ వెల (Price) రూ.6.50

త్రయోదశి

బుధవారం, సూర్యోదయం: 6-26, సూర్యాస్తమయం: 6-25. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి ఉదయం 9-11 వరకు, తదుపరి చతుర్దశి. నక్షత్రం: మఖ తెల్లవారుజామున 4-05 వరకు. వర్జ్యం: పగలు 3-10 నుంచి సాయంత్రం 4-53 వరకు. రాహుకాలం: పగలు 12-25 నుంచి పగలు 1-55 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-01 నుంచి పగలు 12-49 వరకు. అమృతకాలం: రాత్రి 1-30 నుంచి రాత్రి 3-13 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




పాక్‌లో రైలు హైజాక్

బలూచ్ లిబరేషన్ ఆర్మీ దుశ్చర్య

214 మంది ప్రయాణికులు బందీగా ఉన్నట్టు ప్రకటన

30 మంది భద్రతా సిబ్బంది కాల్చివేత › 7

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



మంగళవారం తెలంగాణభవన్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అధినేత కేసీఆర్. చిత్రంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు తలసాని, హరీశ్, సబిత, సత్యవతి, జగదీశ్‌రెడ్డి

# 'ఏడాదిలో అల్లకల్లోలం

## బట్టల దుకాణం నుంచి బంగారం షాపు దాకా అంతటా అస్తవ్యస్తం

## ఇచ్చిన గడువిక చాలు.. సర్కారును చీల్చి చెండాడుదాం: కేసీఆర్

- ప్రజావ్యతిరేక విధానాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి
- ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరు
- రాష్ట్రంలోని రైతాంగ సమస్యలపై రణభేరి మోగిద్దాం
- బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు మద్దతిద్దాం
- ఉద్యోగుల సమస్యలపై ఉభయ సభల్లో గళమెత్తాలి
- బీఆర్‌ఎస్‌పై తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టాలి
- పార్టీ ప్రజాప్రతినిధులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): 'ఏడాదిలోనే తెలంగాణ అల్లకల్లోలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నిర్దయగా ఏడిపిస్తున్నది. బట్టల దుకాణం నుంచి బంగారం షాపు దాకా బాధపడని మనిషి లేడు. వాళ్లకు 15 నెలల సమయం ఇచ్చినం. ఆ గడువు చాలు. ఇక చీల్చిచెండాడండి' అని బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పార్టీ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం తెలంగాణభవన్‌లో పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. బుధవారం నుంచి ప్రారంభం కానున్న శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై చీల్చిచెండాడాలని సూచించారు. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రణభేరి మోగించాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఎండిన పంటలు, దొరకని సాగునీరు, అందని కరెంటు, › 3వ పేజీలో

## సర్వే రిపోర్ట్

| | మొత్తం సీట్లు | కాంగ్రెస్ 2023లో గెలిచినవి | కాంగ్రెస్ ప్రస్తుత అంచనా | బీఆర్‌ఎస్ 2023 గెలుపు | బీఆర్‌ఎస్ ప్రస్తుత అంచనా | బీజేపీ 2023 గెలుపు | బీజేపీ ప్రస్తుత అంచనా | ఇతరులు 2023 గెలుపు | ఇతరులు ప్రస్తుత అంచనా |
|---|---|---|---|---|---|---|---|---|---|
| జీహెచ్‌ఎంసీ | 25 | 01 | 0-0 | 16 | 17 | 01 | 1 | 07 | 6-7 |
| ఉత్తర తెలంగాణ | 51 | 33 | 7-9 | 10 | 28-38 | 07 | 5-7 | 01 | 00 |
| దక్షిణ తెలంగాణ | 43 | 30 | 7-12 | 13 | 28-32 | 00 | 1-3 | 00 | 00 |

# కాంగ్రెస్ పతనమే!

## ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్‌ఎస్‌దే ఘన విజయం

కాంగ్రెస్ ఏడాది పాలనపై ప్రజల్లో అసంతృప్తి

గత బీఆర్‌ఎస్ పాలనే వంద రెట్లు నయమనే అభిప్రాయం

- రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నికలొస్తే కారుకే ఓటు
- హస్తం అడ్రస్ గల్లంతు.. వచ్చేది 21 సీట్లే
- 87 సెగ్మెంట్లలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం
- ప్రతిపక్ష పాత్రలో బీజేపీ పూర్తి వైఫల్యం
- ముఖ్యమంత్రిగా మళ్లీ కేసీఆర్‌కే జనం ఓటు
- జాతీయ మీడియా సంస్థ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 11: రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్‌ఎస్ పార్టీదే అఖండ విజయమని తేలింది. తిరుగులేని మెజారిటీతో గులాబీ దళం తిరిగి అధికారంలోకి వస్తుందని స్పష్టమైంది. తెలంగాణలో గరిష్ఠంగా 87 సీట్లలో బీఆర్‌ఎస్ జయకేతనం ఎగరేయడం పక్కా అని తేలిపోయింది. అదే సమయంలో అధికార కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని వెల్లడైంది. ఆ పార్టీ గెలిచేది 21 సీట్లలోపేనని తేలింది. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ ఏడాది పాలనపై ఢిల్లీకి చెందిన ఓ జాతీయ మీడియా సంస్థ ఇటీవల రాష్ట్రంలో సర్వే నిర్వహించింది. ఫిబ్రవరి చివర్లో నిర్వహించిన ఈ సర్వేలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు ఇందులో వెల్లడైంది. ప్రజలు బీఆర్‌ఎస్ వైపు చూస్తున్నారని, ఆ పార్టీపై సానుభూతి పెరుగుతున్నదని ఆ సర్వే పేర్కొన్నది. కాంగ్రెస్ పాలనతో పోల్చితే కేసీఆర్, బీఆర్‌ఎస్ పాలన వంద రెట్లు నయమనే అభిప్రాయం వ్యక్తమైనట్టు సర్వే తెలిపింది. మార్పు కోసం ఓ అవకాశం ఇద్దామనే ఉద్దేశంతో కాంగ్రెస్‌కు ఓటు వేశామని, అయితే అది తప్పుడు నిర్ణయంగా తేలిందని ప్రజలు అభిప్రాయపడుతున్నట్టు వెల్లడించింది. జాతీయ స్థాయిలో పేరున్న ఈ సంస్థ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఎన్నికలకు ముందు, ఎన్నికల సమయంలోనూ, ఎన్నికల › 2వ పేజీలో

## హైకమాండ్‌లో 'కమీషన్ల' కలవరం! › 8

- 20 శాతం కమీషన్ లొల్లిపై అధిష్ఠానం ఆగ్రహం
- ఈ గొడవతో ఫండింగ్‌కు ఎవరైనా ముందుకొస్తరా?
- సైలెంట్‌గా చేయాల్సిన పనిని బజారుకీడుస్తరా?
- 'ఆక్సిజన్' ఆగితే ఎట్లా? పార్టీ ప్రయోజనాలు పట్టవా?
- ఢిల్లీ పెద్దల ఆగ్రహం.. భావి ఫండింగ్‌పై ఆందోళన


## చీఫ్ అడ్వైజర్‌గా 'పెద్ద'మనిషి?

- ముఖ్యనేతకు కాంగ్రెస్ అధిష్ఠానం మరో చెక్
- ఇటీవలే కాంగ్రెస్ సీనియర్ నేత ఇంటికి వెళ్లి సలహాలివ్వండని ప్రాధేయపడిన ముఖ్యనేత › 13
- తనకు పదవిస్తే సలహాలిస్తానన్న సీనియర్ నేత
- అడిగిందే తడువుగా ఓకే చెప్పిన హైకమాండ్

## ఎకరం భూమిలో 6 బోర్లు తవ్వినా..

38 గుంటల భూమిలో ఆరుచోట్ల బోర్లేసి విఫలమైన ఓ రైతు గోసకు ఈ చిత్రమే నిదర్శనం. కేసీఆర్ హయాంలో ఎస్సారెస్పీ కాలువల ద్వారా కాళేశ్వరం నీళ్లు పారడంతో సూర్యాపేట జిల్లా గూడెపుకుంట తండాలో పంటలు పుష్కలంగా పండాయి. భూక్యా రవీంద్రనాయక్ కూరగాయలు సాగు చేసి లాభాలు గడించాడు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితి తారుమారైంది. నీళ్లందక పంటలు ఎండుతున్నాయి. ఈ దశలో రవీంద్రనాయక్ ఆరు బోర్లేశాడు. చుక్కనీరు పడలేదు.. కానీ, 3 లక్షల అప్పు తేలింది!

ఫొటో: పీ సైదిరెడ్డి, సూర్యాపేట




# కాళేశ్వరంపై కక్ష.. కర్షకులకు శిక్ష

- తెలంగాణ జీవధారపై కాంగ్రెస్ సర్కార్ కుట్ర
- ఎత్తిపోసే వీలున్నా అక్కసుతో అడ్డు పుల్లలు
- ఉత్తర తెలంగాణ వరప్రదాయిని పరిధిలో రైతులకు మళ్లీ మొదలైన సాగునీటి కష్టాలు
- నీటి నిర్వహణలో కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం
- ఇదే అలసత్వం కొనసాగితే మార్చి చివరి నాటికి వేల ఎకరాల్లో ఎండనున్న పంటలు
- ఇప్పటికైనా 20 టీఎంసీలు ఎత్తిపోస్తేనే ఫలితం

ఒక అబద్ధాన్ని నిజం అని నమ్మించేందుకు మరో వంద అబద్ధాలు ఆడాలి! అనేక అపచారాలు చేయాలి! ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది అదే. నాలుగేండ్ల పాటు యాసంగిలో సైతం చివరి ఆయకట్టు వరకు జీవధారను అందించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై 'కూలిపోయింది.. కుంగిపోయింది.. ఒక్క ఎకరం కూడా పారించలేదు' అని నోటికొచ్చిన అబద్ధాలాడింది కాంగ్రెస్. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అబద్ధాలను నిజం చేసేందుకు కావాలనే కాళేశ్వరం ప్రాజెక్టును పండబెట్టి తెలంగాణను ఎండబెట్టింది కాంగ్రెస్ సర్కారు. తాము చెప్పిన అబద్ధాలను నిజాలు అని నమ్మించే విఫలప్రయత్నంలో భాగమే.. 'ఎండలు బాగా కొడుతున్నందున పంటలు ఎండిపోతున్నయి.. గతం కంటే ఈ యాసంగిలో ఎక్కువగా పంటలు సాగుచేయడం వల్లే నీళ్లు చాలడం లేదు' అనే కొత్త అబద్ధాలు! కేవలం ఎండలవల్లే పంటలు ఎండుతున్నాయా? అన్నదానికి కేసీఆర్ హయాంలో ఎండలు లేవా అని రైతులే జవాబు చెబుతున్నారు. ఇక ఎక్కువ భూముల్లో సాగైయింది అన్నదానికి వచ్చే వడ్లు జవాబు చెప్పడం ఖాయం. కాంగ్రెస్ అబద్ధాల సంగతి ఇట్లా ఉంటే అంతకంటే పెద్ద అపచారం కాళేశ్వరానికి రిపేరు చేయించక పోవడం, బరాజ్‌తో సంబంధం లేకుండా కన్నెపల్లి వద్ద నీటిని ఎత్తిపోసే వెసులుబాటు ఉన్నా కావాలని ఆపని చేయకపోవడం.

తన నిర్వాకంతో ఎస్‌ఎల్‌బీసీ సొరంగాన్ని కుప్పకూల్చిన ప్రభుత్వం, 17 రోజులైనా మృతదేహాలను బయటికి తీసుకురాలేని ప్రభుత్వం, ఇంత జరిగినా సొరంగాన్ని త్వరలోనే పునరుద్ధరించి, ఏడాదిన్నర, రెండేళ్లలో ఎస్‌ఎల్‌బీసీ ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు నీళ్లిస్తమని చెప్తున్నది.

మరి కుప్పకూలిన ఎస్‌ఎల్‌బీసీని పునరుద్ధరించేవాళ్లు 15 నెలలైనా కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక పిల్లర్‌కు ఎందుకు మరమ్మతులు చేయలేకపోతున్నరు? పిల్లర్ కాదు.. బ్లాక్‌ను కొత్తగా నిర్మించాలన్నా ఏడాదిలో పూర్తయ్యేది కదా! అదెందుకు చేయలేదు? › 12

## నీళ్ల యాతన మళ్లీ మొదటికి!

- కాంగ్రెసోళ్లు తెలంగాణను ఆగం చేసిండ్రు
- ఉమ్మడి పాలన నాటి పరిస్థితి కనిపిస్తున్నది
- బాబు చెప్పినట్టు కేఆర్‌ఎంబీ ఆడుతున్నది
- ఊర్లల్లో రైతులు అరిగోస పడుతున్నరు
- మనలో మనమే కొట్లాడుకునేలా చేసిండ్రు
- మరోసారి ఉద్యమం చేయక తప్పదు
- సారూ..మీరే ముందుండి పోరాడాలె
- కేసీఆర్‌ను కోరిన రైతు బోర్ల రాంరెడ్డి › 3



మంగళవారం తెలంగాణభవన్‌లో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన నల్లగొండ రైతు బోర్ల రాంరెడ్డి

## ఇప్పటికి రాలిన మట్టిపూలు 446

### అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

- సాగు నష్టాలతో 10 లక్షల రుణం
- భూపాలపల్లి జిల్లాలో ఘటన › 11



## గ్రూప్-2 టాపర్‌గా వెంకట హరవర్ధన్

- 447 మార్కులతో టాప్.. సచిన్‌కు రెండో ర్యాంకు
- ఫలితాలు, జీఆర్‌ఎల్ విడుదల చేసిన టీజీపీఎస్సీ
- మొదటి 31 ర్యాంకుల్లో అన్నీ పురుషులకే!
- 500 ర్యాంకుల్లో మహిళలు 48 మందే › 8
- 13 వేల మంది అభ్యర్థులపై అనర్హత వేటు


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE

Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹62

ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 73

డ్రస్డ్ స్కిన్‌తో కిలో 138

రిటైల్ లైవ్ బర్డ్ కిలో 95

స్కిన్‌లెస్ కిలో 157

Conditions Apply





## గనుల నిబంధనలకు సున్నం.. రాష్ట్ర ఖజానాకు కన్నం

# 'హద్దులు' దాటిన పెద్దల బేరం

- పరిధి చెప్పకుండానే సూర్యాపేట సున్నపురాయి గనుల వేలం
- డీజీపీఎస్ కార్నర్ పాయింట్లు లేకుండానే ఈ-టెండర్ల ప్రక్రియ
- మూడు బ్లాకుల వేలంలో ఎంఎండీఆర్ చట్టానికి తిలోదకాలు
- రిజర్వ్ ఫారెస్ట్‌లో నచ్చినంత తవ్వుకునేలా పరోక్ష వెసులుబాటు
- రెండు బ్లాకుల్లో అక్రమ మైనింగ్‌పై ఇప్పటికే కోర్టుల్లో కేసులు
- అవే బ్లాకుల్ని దక్కించుకొన్న వివాదాస్పద సిమెంట్ కంపెనీలు
- పోటీ లేక మరో బ్లాక్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటన
- ఆర్టీఐ కింద ఈ-టెండర్ల సమాచారం ఇచ్చేందుకు నిరాకరణ
- వ్యక్తుల ప్రాణాలకు హాని ఉన్నదంటూ గనులశాఖ తిరస్కరణ



ఒక రిజర్వ్ ఫారెస్టులో వెయ్యి హెక్టార్ల సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయి. అందులో 200 హెక్టార్లలో మైనింగ్‌కు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలనుకున్నది. అప్పుడు ఏంచేయాలి? ఆ 200 హెక్టార్లు ఎక్కడ ఉన్నదో, దాని హద్దులేమిటో స్పష్టమైన సమాచారాన్ని నోటిఫికేషన్‌లో పొందుపరచాలి కదా! అయితే, ఇదేమీ జరుగలేదు. పైగా గతంలో అభియోగాలను ఎదుర్కొంటున్న సిమెంట్ కంపెనీలకే ఆ గనుల లీజు కూడా దక్కింది. దీంతో ఈ వ్యవహారం ఏదో అనుమానాస్పదంగా ఉన్నదంటూ ఓ సామాజిక కార్యకర్త.. అసలు టెండర్ ప్రక్రియ ఎలా జరిగిందన్న వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం కింద గనుల శాఖను కోరాడు. అయితే, వ్యక్తుల ప్రాణాలకు హాని ఉన్నదంటూ గనుల శాఖ ఆ విజ్ఞప్తిని తిరస్కరించింది. ఇదంతా చూస్తుంటే.. ఆ గనుల వేలం వెనుక ఏదో గూడుపుఠాణి ఉన్నదన్న అనుమానం ఎవరికైనా కలుగకమానదు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని సున్నపురాయి నిక్షేపాల మైనింగ్ లీజు వేలం ప్రక్రియ గురించే ఈ ఉపోద్ఘాతమంతా..! › 13



చౌటుప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు

## ఎల్ఆర్‌ఎస్‌పై భగ్గుమన్న రియల్టర్లు

### రద్దు చేయాలని చౌటుప్పల్‌లో ఆందోళన

- 2022కు ముందటి రిజిస్ట్రేషన్లకు కొర్రీలు పెట్టొద్దని డిమాండ్
- ప్రభుత్వం హైడ్రాతో రియల్టర్లను బిచ్చగాళ్లను చేసిందని ఆవేదన
- కాంగ్రెస్ పాలనలో రియల్ రంగం కుదేలైందని వెల్లడి

చౌటుప్పల్, మార్చి 11 : ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం సమర్పించి మాట్లాడారు. హైడ్రాతో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ రియల్ వ్యాపారులు అడుక్కునే పరిస్థితి తెచ్చిందని మండిపడ్డారు. ఎల్‌ఆర్‌ఎస్ › 13వ పేజీలో